BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | సహృదయ సాహితీవేత్త ఆచార్య బన్న అయిలయ్య | - ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 6 |
| 2. | డా॥. ఆర్.కె. నారాయణ్ నా రోజుల్లో | - డా॥. నందమూరి లక్ష్మీపార్వతి | 11 |
| 3. | తెలంగాణ కథా సాహిత్యం - జాతశ్రీ కుల వృత్తుల కథలు | - ఆలకుంట్ల యాదయ్య | 14 |
| 4. | వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి ఇతివృత్తం- పాత్రల స్వభావం | - భీమరాం దిలీప్‌చంద్ర | 20 |
| 5. | విద్యారణ విజయం (నాటకం) - సామాజికాంశాల పరిశీలన | - డా॥. సి. నర్సింహులు | 26 |
| 6. | పాటకు పట్టం కట్టిన దేవులపల్లి | - డా॥. ఆగపాటి రాజ్‌కుమార్ | 30 |
| 7. | దళిత సంచార కులాల సాహిత్యం | - డా॥. గోపని చంద్రయ్య | 33 |
| 8. | NEP 2020 : భారతీయ విద్యా పరివర్తనలో ముందడుగు? | - డా॥. R.S.S. నెహ్రూ | 38 |
| 9. | భవన నిర్మాణ రంగంలో ప్రీ - లాంచ్ ఆఫర్స్ (Pre-launch Offers) చట్ట సమ్మతమేనా? | - డా॥. పి.వి.కె.యస్. రామారావు | 45 |
| 10. | గోండుల సంప్రదాయ వృత్తి గాయకులు, సంగీత విద్వాంసులు పర్ధాన్ గిరిజనులు | - డా॥. సకినాల పోలు | 47 |
| 11. | మల్లవరపు జాన్ జీవన రేఖలు | - గిడ్డమ్మ | 53 |
| 12. | జానపద కళారూపం ఒగ్గుకథ | - ఇస్లావత్ రమేష్ | 59 |
| 13. | జైన వాఙ్మయం - కథా సాహిత్యం | - డా॥. ఆర్. కుసుమ కుమారి | 63 |
| 14. | రాయలసీమ రచయిత్రుల కథల్లోని ఇతివృత్త వైవిధ్యం | - కోడూరు జయప్రకాష్ | 68 |
| 15. | కథాసాహితి కథల సంకలనాలు-కులవివక్ష కథాంశాల పరిశీలన (2008 నుండి 2019 వరకు) | - లెంక సత్యనారాయణ | 73 |
| 16. | జయంతి ప్రకాశ శర్మ కథలు-కుటుంబం, మానవతా విలువలు | - మొండి స్వామి | 79 |
| 17. | షేక్స్పియర్ రచనల్లో భాష - సృజనాత్మకత పరిశీలన : భాష మరియు సృజనాత్మకత | - మురళీ. బాసా | 85 |
| 18. | ప్రపంచీకరణ - కరువు | - డా॥. వి. శాంతిలక్ష్మి | 91 |
| 19. | ప్రబంధ చిలుకల ప్రాశస్త్యం | - శ్రీగాకోళపు సత్యభగవాన్ & | 93 |
| 20. | తెలంగాణ నవలలు - కులవృత్తుల ప్రస్తావన | - సుధామల్ల స్రవంతి | 99 |
| 21. | "ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్యదైవం మోదుకొండమ్మ వైశిష్ట్యం" | - డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి | 106 |
| 22. | Digital Education : Vision, Perspectives and Problems in Changing Paradigms of NEP- 2020 | - Akash Kumar | 111 |

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జైన వాఙ్మయం - కథా సాహిత్యం

- డా॥ ఆర్. కుసుమ కుమారి, తెలుగు విభాగాధిపతి, డా॥ వి.యస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల (ఎ), విశాఖపట్నం.

జైన వాఙ్మయం- పరిచయం.

జైన ధర్మం భౌద్ధ ధర్మం కంటే ప్రాచీనమైనది. అయితే - జైన ధర్మానికి సంబంధించిన సాహిత్యం బౌద్ధ ధర్మం సాహిత్యం కంటే ఆలస్యంగా దొరికింది. అందువల్ల, బౌద్ధ ధర్మం సాహిత్యమే ముందు వచ్చినట్లు అభిప్రాయం ఏర్పడిపోయింది.

భారతీయ సాహిత్యంలో జైన సాహిత్యం ప్రముఖ మైంది. జైనులు తమ రచనలను జన సామాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవగాహన కలిగించే రీతిలో రచించారు. ప్రాచీన వ్యాఖ్యానాలను ప్రాకృత భాషలైన మాగధీ, మహారాష్ట్ర భాషల్లో రాశారు. ఎనిమిదవ శతాబ్దిలో దిగంబర జైనులు సంస్కృతంలో రాయడం ప్రారంభించారు. శ్వేతాంబర జైనులు ఎనిమిదో శతాబ్ధి తరువాత సంస్కృతంలో రాయడం మొదలుపెట్టారు. ఆ రచనలు సరళ సంస్కృతంలో ఆ విధమైన భాషారీతుల్లో వచ్చాయి. 10వ శతాబ్ది నుంచి 12వ శతాబ్ది వరకూ అపభ్రంశ మాండలికాల్లో రాశారు. ఆ తరువాత కాలంలో దేశ భాషల్లో రాశారు.

జైన సాహిత్యం దక్షిణాదిన తమిళ కన్నడ భాషల్లో వచ్చింది. ఉత్తరాదిన గుజరాతీ, హిందీ భాషల్లో వచ్చింది. భారతీయ సాహిత్యంలో జైనులు స్పృశించని ప్రక్రియ ఏదీ లేదు. పురాణాలు - అఖ్యానాలు - నాటకాలు- స్త్రోత్రాలు- వంటి ప్రక్రియలన్నింటిలోనూ రాశారు. కొన్ని గ్రంథాలు ప్రజల వాడుక భాషలో సరళంగా వచ్చాయి. కొన్ని కావ్యాలు ఆలంకారిక కావ్యశైలిలో వచ్చాయి. చిన్న వివరణలతో జైన సాహిత్యంలో- నిజ్జుక్తులు (నిర్యుక్తులు) - వ్యాఖ్యానాలుగా వచ్చాయి.ఆ తరువాత, ప్రాకృతంలో విపుల వ్యాఖ్యానాలుగా రూపొందాయి. వాటి ఆధారంగా భాష్యములు చూర్ణికలు - సంస్కృతవాఖ్యానాలు- వచ్చాయి. బౌద్ధమునులువలె, జైనమునులు కూడా తమ ధర్మోపదేశాలను కథల రూపంలో చెప్పి, జైన ధర్మ వ్యాప్తికి కృషి చేశారు.

అన్ని కథల్లోనూ కనిపిస్తుంది. ఒక్క విషయంలో జైన కథలు ప్రత్యేకత ఉంది. బౌద్ధ కథల్లో - వస్తువు విఫయంలోనూ - రూపం విషయంలోనూ కూడా- చాలా వరకూ మూసపోతధోరణి కనిపిస్తుంది. అయితే జైన కథలు ఆ విధంగా లేవు. వస్తు రూపాలు - రెండింటి లోనూ వైవిధ్యత దర్శనమౌతుంది. అంతేకాకుండా, ఆనాటి ప్రజల భాషల్లో వచ్చాయి. ఆనాటి సమాజానికి అద్దంపట్టాయి.

## జైన కథలు :

### రాజుమేఘరథుని కథ :

ఇంద్రుని సభలో దైవ స్వరూపులయిన ఇద్దరు భూలోకవాసులు ఒక విషయంపై చర్చించారు. తనను శరణు కోరిన వాని ప్రాణాలు కాపాడడానికి తన ప్రాణాలను సైతం త్యాగం చేయగల ధైర్యశాలులు భూలోకంలోని ఉన్నారని అందులో ఒకడు అన్నాడు. రెండోవాడు ఒప్పుకోలేదు. అప్పుడు ఇంద్రుడు వాళ్లిద్దర్ని భూలోకంలోకి వెళ్లి స్వయంగా చూసి రమ్మన్నాడు ఒకడు డేగగా మారాడు. రెండోవాడు పావురంగా మారాడు. భూలోకంలో ప్రవేశించారు. రాజు మేఘరథుడు కొలువు తీరి ఉన్నాడు. అంతలో ఒక పావురం భయంతో ఆరాజు పాదాల మీద పడింది. అంతలో అక్కడకు ఒక డేగ వచ్చి, ఆ పావురం తన ఆహారమని, ఇమ్మని అడిగింది. అది నన్ను రక్షణ కోరింది కాబట్టి, దాన్ని ఇవ్వనన్నాడు. మరేవైనా ఆహారం ఇస్తానన్నాడు. మరో పావురాన్ని చంపి మాంసం తెస్తానన్నారు మంత్రులు. రాజు ఒద్దన్నాడు. ఒక జీవిని రక్షించడానికి మరో జీవిని చంపడం ధర్మం కాదన్నాడు.

నిర్ధారించుకుంది. విక్రమార్కుడు ఒకనాడు బల్లి చిలుక చావుకి మహారాణి శోకించి తాను కూడా చనిపోతానంటుంది, వంచకుడైన ఆ బ్రాహ్మణుడు చిలుక శరీరంలో ప్రవేశిస్తాడు. అప్పుడు విక్రమార్కుడు తన నిజశరీరంలో ప్రవేశించి మహారాణి ముందు ప్రత్యక్షమౌతాడు. ఇదీ సారాంశం. బ్రాహ్మణుని మోసం నుంచి విక్రమార్కుడు ఏవిధంగా తప్పించుకుని, నిజరూపంలోకి వచ్చాడో ఈ కథ వివరిస్తుంది.

ఈ విధంగా జైనులు ఎన్నో గొప్ప కథాకావ్యాలను గ్రంథాలను - రచించి- భారతీయ కథను ఉన్నతశిఖరాల మీద నిలబెట్టారు.

## ముగింపు వ్యాఖ్యానం :

కథా సాహిత్యంలో ఆకాలంలో జైనధర్మం చేసినంతటి కృషి అటు బౌద్ధ ధర్మంలో కాని - ఇటు హిందూధర్మంలో కానీ జరగలేదు.

ప్రజల భాషలో రచించిన కథలే ప్రజల్లోకి వెళ్తాయని జైన ధర్మం మొదట గుర్తించింది. ఆ దిశలోనే కథారచన సాగించారు. జైనధర్మ ప్రజ్ఞల వ్యాప్తికి, కథలనే కళా సాధనంగా చేసుకున్నావారు జైనరచయితలే. ఆకాలంలో ఆ ప్రక్రియను అభివృద్ధి చేసినవాళ్లు వాళ్లే. ప్రాకృతం- సంస్కృతం- ప్రాకృతం సంస్క ృత మిశ్రమం - అపభ్రంశం- భారతీయ ప్రాంతీయ భాషల్లో జైనకథలు వచ్చాయి. ఆ భాషా పరిణామక్రమం ఆ కథల్లో తెలుస్తుంది.

నీతులను నీతులుగా చెప్పకుండా, వాస్తవిక సమాజ చిత్రణలోంచి-జీవిత చిత్రణలోంచి- స్పష్టమైన అవగాహన కలిగేటట్లు చిత్రించారు.

సన్యాసులు- బ్రాహ్మణులు- రాజుల- వారి జీవిత చిత్రణే కాకుండా - సామాన్యుల జీవిత చిత్రణకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు.

కరుణ- క్షమ - ప్రేమ- రసాలతోపాటు హాస్య వ్యంగ్య రసాలను కూడా కథారచనలో ఒలికించి ప్రత్యేకతను చాటుకున్నారు.

ప్రాచీన భారతీయ కథను సుసంపన్నం చేసి, ఉన్నత శిఖరాలమీద నిలబెట్టారు. ఆ సాహిత్యాన్ని భద్ర పరచడంలో కూడా ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. తమిళం- కన్నడం- లో వచ్చిన జైన సాహిత్యం ప్రపంచ వ్యాప్తంగా సుప్రసిద్ధమయింది.

## సంప్రదించిన గ్రంథాలు :

1. Jain story Book – Federation of Jain Association in North America Raleigh,NC 27607-3969, USA – 2005.
2. Jain Authorship in Tamil literature : A reassessment TAKA NOBU TAKAHASHT – paper read t the 14th world Sanskrit conference, Kyoto-02-09-2009.
3. Stories from Jainsim – Kumarpal Desai – Jaibhikhkhu Sahitya Trust, Ahmedabad.
4. A comprehensive History of Jainsim – parts 1 and 2 – Firm KLMPVTLTD., Kolkata – Asim Kumar Chatterjee.
5. History of Indian Literature – A. Weber – Translation by John Manna and Theodor Zacharial, London – 1914.
6. History of Indian Literature – M. Winternitz – M. Winternitz – edited by Mrs Ketkar- Oriental books reprints corporation – New Delhi – 1972.

★★★